కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

తాండూరు, మార్చి 11: గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన కానిస్టేబుల్ కావాలి రవీందర్ కుటుంబానికి తాండూరు డివిజన్ పోలీసులు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. తమ వంతు సహాయంగా రూ. లక్షా 10 వేలు అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐ నగేశ్ మాట్లాడుతూ మృతుడు రవీందర్ కుటుంబానికి ఎల్లప్పుడు పోలీస్ శాఖ తోడుంటుందన్నారు.

25 న ఇఫ్తార్ విందు..

తాండూరు, మార్చి 11: ఈ నెల 25వ తేదీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ముస్లింల తో కలిసి చర్చించారు. పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో ఇఫ్తార్ విందు ఉంటుందని అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నయీం, నరేందర్‌గౌడ్, సలీం, రాఘవేందర్, ముక్తార్, ఈర్షద్, ఇంతియాజ్, యూనుస్ తదితరులున్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

ధారూరు, మార్చి 11: మండల పరిధిలోని కొండాపూర్ కలాన్‌లో రైతు కుర్వ శ్రీనివాస్ మొక్క జొన్న పంటను (5106 రకం) మంగళవారం హైటెక్ కంపెనీ ప్రతినిధులు పరిశీలించారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

పరిగి, మార్చి 11: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పరిగిలోని జెడ్పీహెచ్ఎస్ నెం.1 పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాళ్లను ఎంఈవో ఎం.గోపాల్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయు లను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో జీవితంలో స్వతంత్రంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పరిగి, మార్చి 11: పరిగి పట్టణంలోని 4వ వార్డు పరిధిలో గల రోడ్డు నెం.1లో సీసీ రోడ్డు పనులు మంగళవారం ప్రారంభించారు. ప్రధాన రోడ్డు నుంచి కాలనీలోకి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, నాయ కుడు వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని యువకుడు మృతి

కులకచర్ల, మార్చి 11: రెండు బైకులు ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన కులకచర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని జరిగింది. ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి కథనం ప్రకారం కులకచర్ల మండలం కుస్మసముద్రం గ్రామానికి చెందిన చెన్నకేశవులు(19) మంగళవారం మధ్యాహ్నం కులకచర్లలో ఎరువు బస్తాను బైక్‌పైన వేసుకొని అదేగ్రామానికి చెందిన కృష్ణయ్యను ఎక్కించుకొని ఆయన గ్రామం కుస్మసముద్రానికి వెళుతున్నాడు. ఇప్పాయిపల్లి గేటు నుంచి కులకచర్లకు బైక్‌పై ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణయ్య వస్తున్నాడు. తిర్మలాపూర్ గేటు సమీపంలో రెండు బైక్‌లు ఢీ కొనడంతో చెన్నకేశవులుకు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో 108లో పరిగి ప్రభు త్వాస్పత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ ఈశా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణయ్యకు గాయాలు కావడంతో మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వెనుకాల కూర్చున్న కృష్ణయ్యకు స్వల్పగాయలు కాగా స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాళం వేసిన ఇంట్లోచోరి

కులకచర్ల, మార్చి 11: తాళం వేసిన ఇంటిలో నగలు దొంగతానికి గురైన సంఘటన కులకచర్ల మండల కేంద్రంలో జరిగింది. ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కులకచర్ల గ్రామా నికి చెందిన మహమ్మద్ అమీనాబేగం ఇంట్లో ఈ చోరీ జరిగింది. బీరువాలో పెట్టిన మూడు మాసాల బంగారు పట్టీలు, మూడు మాసాల బంగారు కమ్మలు బుట్టలు, బంగారు మ్యాటీలు ఒక మాసం, మంగళసూత్రం అరతులం, ఇరవై తులాల వెండి మాయమైంది. అమీనా బేగం హైదరాబాద్ వెళ్లింది. అయితే తన కూతురు సోమవారం హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చిందని ఆమె వచ్చి చూసే సరికి ఇంటి తాళాలు తీసి ఉన్నాయని, ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగుల గొట్టి నగలు గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని గుర్తించి మం గళవారం స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

పూడూరు,మార్చి 11: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజం లో మంచి గుర్తింపు పొందాలని హస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పాస్టర్ ఎం.ఆంటోనీ పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండల పరిధి లోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో పూడూరు,పరిగి మండలాలకు చెం దిన 34 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడంతో పాటు, జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా పొదుపు సంఘాలకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని విధాలుగా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సంస్థ ద్వారా గత మూడు నెలల నుంచి కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఎదగాలని వారికి ఉచితంగా మిషన్లను అంద జేస్తునట్లు తెలిపారు. ప్రతి మహిళ పొదుపు సంఘాల్లో ఉండి ఆ సం ఘం ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. గతంలో హస్ సంస్థ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిం చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రభు దాస్, ఏసయ్య, నరేందర్, భాగ్యమ్మ ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

పరిగి నుంచి వికారాబాద్‌కు నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పరిగి, మార్చి 11: ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ఇందిరమ్మ కమిటీల ప్రధాన లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పరిగిలోని మినీ స్టేడియంలో నియోజక వర్గ స్థాయి ఇందిరమ్మ కమిటీల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల సభ్యులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లన్నారు. గ్రామాల్లో పేదరికంలో ఉన్న వారిని గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా ఎంపిక చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక ఇందిరమ్మ కమిటీల సభ్యుల ద్వారానే చేపడతామని తెలిపారు. త్వరలోనే రేషన్‌కార్డులపై సన్నబియ్యం అందించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూ రు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీల సభ్యులపై ఉందన్నారు. అనంతరం రూ.120కోట్లతో పరిగి నుంచి వికారాబాద్ వరకు, రూ.120కోట్లతో పరిగి నుంచి షాద్‌నగర్ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి, రూ. 29లక్షలతో పరిగి పట్టణంలోని కొత్త కుంట చెరువు పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్‌కుమార్, డీఆర్‌డీవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, తహసీల్దార్ ఆనంద్ రావు, ఎంపీడీవో ఎం.ఎ.కరీం, అధికారులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలపై
అధ్యయనం

కొడంగల్, మార్చి 11: జిల్లా విద్యాధి కారిణి ఆదేశాల మేరకు ఎఫ్ఎల్ఎన్ టీం మంగళవారం మండలంలోని హుస్సేన్ పూర్ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ టీం పరిశీలకులు జైన్‌డైట్, ఫీల్డ్ ఇన్వె స్టి గేటర్ మమత సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ రెండో తర గతి విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేశా రు. తెలుగు, ఇంగ్లీష్ పుస్తకం చదవడం, రాయడం, అక్షరాలు, అంకెల గుర్తింపు వం టి వాటిని పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'కడా' అధికారి పర్యటన

బొంరాస్‌పేట్, మార్చి11 : మండల పరిధిలోని మెట్లకుంట, మహంతీపూర్, కొత్తూర్, రేగడి మైలారం గ్రామాల్లో మంగళవారం కడా అధికారి వెంకట్‌రెడ్డి పర్యటించారు. గ్రామాల్లో అవసరమైన నూతన గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలలకు అదనపు గదులు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను సంబంధించిన ప్రతిపాదనలను అయన ప్రజలు, నాయకుల నుం స్వీకరించారు. కార్యక్రమంలో నర్సింహులు గౌడ్, వెంకట్‌రాములుగౌడ్, జయకృష్ణ, మల్లేశ్, మహిపాల్, మహేందర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ ట్రేడింగ్ పేరుతో రూ.1.07 కోట్లు లూటీ

సీనియర్ మేనేజర్‌ను బోల్తా కొట్టించిన సైబర్ నేరస్థులు

సిటీబ్యూరో, మార్చి 11 (నమస్తే తెలంగాణ): ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ పేరుతో ఓ సీనియర్ మేనేజర్‌ను సైబర్‌నేరగాళ్లు బ్లాక్ ట్రేడింగ్ పేరుతో రూ.1.07 కోట్లు బురిడీ కొట్టించారు. రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేట్‌కు చెందిన బాధితు రాలు ఓ ప్రైవేట్ సంస్థలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు ట్రేడింగ్‌పై అవగాహన ఉంది, ఈ క్రమంలోనే ఎఫ్ 5జెం ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ అనే సంస్థ వాట్సాప్ గ్రూప్‌లో చేరింది. ఆ తరువాత ట్రేడింగ్‌కు సంబంధించిన మెలుకువలు నేర్చుకోవాలంటూ అందుకు శృతి భాట్య , పృథ్వీ టి కిలాచంద్‌ల పేరుతో ఇద్దరు మాట్లాడుతూ సల హాలు చూచనలు చేశారు.

దీంతో ఆమె వారి సూచనలతో డబుల్‌యుయువైక్యూఎజెడ్.కామ్ వెబ్ సైట్, జేఎంఎఫ్ఎస్ మ్యాక్స్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని వాటి ద్వారా ట్రేడింగ్ మొదలు పెట్టింది. మొదట రూ. 10 వేలు, ఆ తర్వాత రూ. 25 వేలు, రూ. 1.63 లక్షలు పెట్టుబడి పెట్టడంతో కొన్ని లాభాలు వచ్చాయి. ఇందులో ఎక్కువ లాభాలు రావని వీఐపీ గ్రూప్‌లో పెట్టు బడి పెడితే బ్లాక్ ట్రేడింగ్‌తో భారీ లాభాలు వస్తాయంటూ నేరగాళ్లు బాధితురాలికి సూచించారు. తన ఖాతాలో రూ. 67 లక్షలు, తండ్రి ఖాతాలో రూ. 46 లక్షలు డిపాజిట్ చేసింది. అయితే ట్రేడింగ్ యాప్‌లో స్క్రీన్‌పై కోట్ల రూపాయల లాభం చూపిస్తోంది, దీంతో ఆమె రూ. 17,28,00 చెల్లించింది. అయినా కూడా విత్ డ్రా చేసుకునే అవకా వాన్ని కల్పించలేదు. ఇలా ఆమె పెట్టిన పెట్టుబడిలో కొన్ని తిరిగి వచ్చినా రూ. 1,07,13,266 మోసానికి గురయ్యింది. దీనిపై బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఆయిల్ షాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

గడువు ముగిసిన తేదీలతో నూనె విక్రయిస్తున్న వైనం

సిటీబ్యూరో/మలక్ పేట, మార్చి 11(నమస్తే తెలంగాణ): ఎక్స్‌పైరీ డేట్ అయి పోయిన తర్వాత దానిపై వైట్నర్ పూసి మళ్లీ డేట్ రాసి తమ ఆయిల్ కంపెనీలకు చెందిన లేబుళ్లు అంటిస్తూ మంచి నూనెను విక్రయిస్తున్న అశోక్‌కుమార్ అగ ర్వాల్ అనే వ్యక్తిని మెటీరియల్‌తో సహా మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు మలక్‌పేట ఫుడ్‌సేఫ్టీ అధికారులకు అప్పగించారు. ఎక్స్‌పైరీ అయిన నూనెలు అమ్ముతున్నారంటూ వచ్చిన సమాచారంతో మలక్‌పేటగంజ్‌లోని గణేశ్ బాలాజీ లక్కదతర్ అనే ఆయిల్ దుకాణంపై సోమవారం రాత్రి సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి దాడులు చేశారు. పోలీసుల దాడుల్లో తేదీ స్టిక్కర్లు లేకుండా,గడువు ముగిసిన తేదీ స్టిక్కర్లతో కూడిన 1.9లక్షల విలువైన 1014 లీటర్ల ఫ్రెష్ హార్ట్ బ్రాండ్ పేరుతో ఉన్న ఆయిల్ బాటిళ్లు, టిన్స్, కంపెనీల స్టిక్కర్లను స్వాధీనం చేసుకున్నారు. అశోక్‌కుమార్ ఎడి బుల్ ఆయిల్‌ను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి లైసెన్స్ రీప్యాక్ చేయకుండా తన దుకాణంలో గడువు ముగిసిన లేబుళ్లతో రీప్యాకింగ్ చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. వైట్నర్‌లను ఉపయోగించి గడువుతేదీ, బ్యాచ్‌నెంబర్లు దాచేసి అవ సరమైన వారికి అమ్ముతున్నారని పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ టీమ్ ఇన్ స్పెక్టర్ సైదాబాద్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సాయిరాం, ఎస్‌కె కవియుద్దీన్, మధు, పిసి శ్రీకాంత్‌తో పాటు కమిషనర్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

చీరలు చోరీ చేసిన మహిళల ముఠా అరెస్టు

బంజారాహిల్స్, మార్చి 11: మహిళా దినోత్సవం రోజున జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన వస్త్రప్రదర్శనలో ఆరుగురు మహిళల ముఠా ఖరీదైన చీరలను తస్కరించారు. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్‌లోని జేవీ హిల్స్‌కు చెందిన ప్ర ముఖ డిజైనర్ అంజనా దేవి దండా బెంగళూరులో అనూ సిక్స్ యార్డ్స్ పేరుతో బోటిక్ నిర్వహిస్తుంటారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనూ సిక్స్ యార్డ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 8న జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి సమీపంలో దారా కేఫ్ అండ్ బిస్ట్రోరెస్టారెంట్‌లో డిజైనర్ వస్త్రప్రదర్శన నిర్వహించారు. అమ్మిన చీరలను లెక్కిస్తుండగా రూ.12లక్షల విలువైన 7 డిజైనర్ చీరలు స్టాక్‌లో కనిపిం చలేదు. దీంతో సీసీ ఫుటేజీని పరిశీలించగా ఆరుగురు మహిళలతో కూడిన ముఠా అనుమానాస్పదంగా సంచరించినట్లు తేలింది. చీరలను నడుము కింది భాగంలో దాచుకుని వెళ్లినట్లు గుర్తించారు. దీంతో అంజనాదేవి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

ఆర్టీసీ బస్సులో బంగారు చైన్ చోరీ

వెంగళరావునగర్, మార్చి 11 ఆర్టీసీ బస్సులోని ఓ మహిళా ప్రయాణికురాలి బంగారు లాకెట్ చైన్ చోరీకి గురైన ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ కు చెందిన ప్రైవేట్ ఉద్యోగిని ఎ. సత్యవతి (58) సోమవారం ఉదయం అమీర్ పేట్ మైత్రీవనం నుంచి కూకట్ పల్లి లోని తమ కార్యాలయానికి ఆర్టీసీ బస్సులో బయలుదే రింది. బస్సు హర్ష మెస్ వద్దకు చేరుకున్నప్పుడు చూసు కుంటే ఆమె మెడలోని రూ.1.10 లక్షలు విలువ చేసే 15 గ్రాముల బంగారు లాకెట్ చైన్ ఉంది. ఆ తర్వాత గమ నిస్తే మెడలోని బంగారు లాకెట్ చైన్ కనిపించలేదు. బస్సులో ఎంత వెతికినా బంగారు లాకెట్ చైన్ కనిపించ లేదు. దాంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి అమ్ముతున్నావంటూ ..

బంజారాహిల్స్,మార్చి 11: రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని అడ్డగించడంతో పాటు గంజాయి అమ్ము తున్నావంటూ దబాయించి మొబైల్‌తో పాటు నగదు దోచుకున్న ఘటన జూబ్లీహిల్స్ పో లీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బషీర్‌బాగ్‌కు చెందిన జరపుల జనార్దన్ అనే యువకుడు తన యజమానితో కలిసి సోమవారం అర్ధరాత్రి జూబ్లీహిల్స్ రోడ్ లో నిర్మి స్తున్న ఇంటికి టైల్స్ తెచ్చాడు. టైల్స్ లోడ్ దించుతున్న సమయంలో జనార్ధన్ టీ తాగి వద్దామని రోడ్డుపై వచ్చా డు. టీ తాగి నడుచుకుంటూ వెళ్తున్న జనార్దన్‌ను స్కూటీ మీద వచ్చిన ఇద్దరు యువకులు అడ్డుకున్నారు. అర్ధరాత్రి సమయంలో గంజాయి అమ్ముతున్నావా .. అంటూ బెది రించి పోలీస్‌స్టేషన్‌కు వెళ్దాం పద.. అంటూ అతడిని బైక్ మీద కూర్చోబెట్టుకుని ముందుకు తీసుకువెళ్లారు. నిర్మా నుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి చితకబాదారు. అతడి వద్ద నున్న రూ.1200 తో మొబైల్ ఫోన్, హెడ్‌సెట్ లాక్కుని పారిపోయారు. బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళను మోసం చేసిన యువకుడు అరెస్ట్

హిమాయత్ నగర్, మార్చి11: పెండ్లి చేసుకుంటానని ఓ మహిళను నమ్మించి మోసం చేసిన యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిం చిన సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. ఎస్సై షఫీ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరికి చెందిన ఓ వివాహిత మహిళ(26) ఓ కుమారుడు పుట్టిన తర్వాత ఆమె భర్త రెండేళ్ల క్రితం మృతి చెందాడు. ఈ క్రమంలో మల్కాజి గిరికి చెందిన అనిల్ (25) తో ఆ మహిళకు పరిచయం ఏర్పడి ప్రేమకు దారి తీసింది. నీ భర్త చనిపోయాడు నీ కుమారుడి చూసుకుంటూ నీకు కొత్త జీవితం ఇస్తా నంటూ మాయ మాటలు చెప్పడంతో ఆమె అనిల్ కు దగ్గరైంది. పెండ్లి చేసుకుందామని ఆ మహిళ అనిల్ పై ఒత్తిడిచేయడంతో ఆమెను దూరం పెట్టడం మొదలు పెట్టాడు. పలుమార్లు ఫోన్ చేసిన అనిల్ స్పందించక పోవడంతో ఆమె మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా అనిల్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఎస్సై షఫీ కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నారు.

పరిగి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాలు, టీజేఏసీ నాయకులు

పరిగి, మార్చి 11: పరిగిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై టీజేఏసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పరిగిలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న టీజేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు గోపాల్‌రెడ్డి, గోవింద్‌నాయక్, ఎంఎస్ భానుప్రకాష్, పి.నర్సింహులు, ఎం.వెంకట్రాములు తదితరులు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలోని మండలాలతో నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలన్నారు. పూడూరు మండలంలో నూతనంగా కంకల్, చౌడాపూర్‌లో మరికల్, దోమ మండలంలో దాదాపూర్, గండీడ్‌లో వెన్నాచేడ్ మండలాలను ప్రజాభిప్రాయ సేకరణ మేరకు కొత్తగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో అవసరమైన కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలని పేర్కొ న్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.రవీందర్, ఉప్పరి కృష్ణయ్య, మంగళి నారాయణ, రమేశ్, ఎ.కృష్ణయ్య, వెంకటేశ్, ఎస్.రమేశ్, పాండు, నర్సింహులు, సత్యయ్య, మల్లేశ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివాడు



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న విశారదన్ మహరాజ్, జయరాజ్

ధారూరు/వికారాబాద్ మార్చి 11; రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని, అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ అన్నారు. సోమవారం రాత్రి వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామంలో అం బేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆర్.అనంతయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావి ష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని, ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్ రెడ్డి, సదానంద రెడ్డి, రవీందర్, నవీన్‌కుమార్,వడ్ల నందు, ఆనంద్, మహిపాల్, మల్లేశం, దానయ్య, విజయేందర్, విజయేందర్ గౌడ్, శ్రీనివాస్, వెంకటేష్,సురేష్, యాదగిరి, రాందాస్, నర్సింహులు, సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

బొంరాస్‌పేట్, మార్చి11 : రైతు నేస్తం కార్యక్రమంలో శాస్త్రవేత్త దామోదర్‌రాజు వరిపొలంలో నీటి ఎద్దడిని తట్టుకోవడంలో అవసరమైన మెళకువలను తెలియజేశారు. వేసవికాలాన్ని దృష్టి లో ఉంచుకొని బొంరాస్‌పేట్ రైతువేదిక భవనంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఏడీఏ శంకర్, ఏవో తులసి వరిపంటలకు అవసరమైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఫిబ్రవరి నెల నుంచి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వరిపొలం చిరుపొట్ట దశ వరకు నీటి ఎద్దడి నుంచి కాపాడుకోవాలని రైతులకు సూచించారు.ఎరువుల వాడకం చిరుపొట్ట దశ వరకు మాత్రమే ఉపయోగించాలని రైతులకు సూచించారు.అనంతరం ఫర్టిలైజర్ దుకాణాలలో ఎరువుల అమ్మకం, రికార్డులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు స్వాతి, శైలజ, పవన్, జగదీశ్, వసీం రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాండూరు రూరల్, మార్చి 11: తాండూరు మండలం, చెంగోల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వేణుగౌడ్ కుటుంబాన్ని మంగళవారం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల వేణుగౌడ్ తల్లి ఆనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం, మాజీ సర్పంచ్ మల్లేశ్వరీ, ఈవో శేఖర్‌గౌడ్, రాజు,ఉమాశంకర్ ఉన్నారు.

నిర్మాణ సంస్థ ఎండీ ఇంట్లో చోరీ

ఐదుగురు మహిళల అరెస్ట్

బంజారాహిల్స్,మార్చి 11: ప్రముఖ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నివాసంలో పనిచేస్తూ ఆభరణాలు, నగదు తస్కరించిన ముగ్గురు మహిళలతో పాటు వారికి సహకరించిన మరో ఇద్ద రిని జూబ్లీహిల్స్ పో లీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీ హిల్స్ రోడ్ నెం 22లో నివాసం ఉంటున్న జీపీఆర్ ఇన్‌ఫ్రా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జీవీ.శేఖర్ రెడ్డి నివాసంలో ఇటీవల రూ.7.5లక్షల నగదుతో పాటు సుమారు రూ.26లక్షల విలువైన బంగారం, వజ్రాభరణాలు మాయమయ్యాయి. శేఖర్‌రెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శేఖర్‌రెడ్డి ఇంట్లో సీసీ ఫుటేజీలతో పాటు ఇతర సాక్ష్యాలను పరిశీలించగా ఇంట్లో పనిమనుషులైన గుత్తి ప్రాంతానికి చెందిన హసీనా(30), కర్నూల్ జిల్లాకు చెందిన వాహెదా(20) , కడప జిల్లాకు చెందిన అనుష(22) చోరీకి పాల్పడ్డట్లు తేలింది. చోరీ చేసిన వస్తువుల్లో కొన్నింటిని వాహెదా తన తల్లి సలీమాకు పంపించగా, తస్కరించిన నగదులో రూ.3.5లక్షలను అనూష తన తల్లి ఆదిలక్ష్మికి ఇచ్చిందని పోలీసుల విచారణలో తేలింది. నిందితులను మంగళవారం అరెస్ట్ చేసిన వారివద్ద రూ.4ల క్షల నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.